డ్రైవింగ్ స్కూల్స్‌పై ఆర్టీఏ నజర్

నిబంధనల ఉల్లంఘనలపై ఆరా.. తనిఖీలు

సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ) : నగరంలోని డ్రైవింగ్ స్కూల్స్‌పై ఆర్టీఏ అధికారులు దృష్టి సారించారు. డ్రైవింగ్‌లో పూర్తి స్థాయిలో శిక్షణ పొందకుండానే చాలా మంది బ్రోకర్లకు డబ్బులు ముట్టజెప్పి లైసెన్స్‌లు పొందుతున్నారనే ఫిర్యాదులు అధికారుల దృష్టికి వచ్చాయి. సాధారణంగా చాలా మంది డ్రైవింగ్ స్కూల్‌లో జాయిన్ అయ్యాక నెల రోజుల పాటు శిక్షణ తీసుకుంటున్నారు. అయితే పూర్తిగా డ్రైవింగ్ రాకుండానే ఆర్టీఏ కార్యాలయాల్లో టెస్ట్‌కు హాజరవుతున్నారు. ఇందులో చాలా మంది ఫెయిల్ అవుతున్నారు. డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులే లైసెన్స్‌లు ఇప్పించే బాధ్యత తీసుకుంటుండటంతో వారికి రూ. 4వేలకు పైగా ఫీజులు చెల్లిస్తున్నారు. దీంతో ఫెయిలైన వాళ్లు 'ఫీజు చెల్లించాం కదా.. మా డబ్బులు మాకు ఇవ్వండి' అంటూ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులతో ఘర్షణలకు దిగుతున్నారు. ఈ క్రమంలో డ్రైవింగ్ శిక్షణ పేరుతో డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలకు ఆర్టీఏ సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే నగరంలో ఉన్న డ్రైవింగ్ స్కూల్స్ అనుమతులు పొందాయా? లేదా? తనిఖీలు చేస్తున్నారు.

ఒక్కో డ్రైవింగ్ స్కూల్‌లో కనీసం ఇద్దరు డ్రైవింగ్ నిపుణులు ఉన్నారా?లేదా? అనే అంశాలను పరిశీలించేందుకు అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీఏ కార్యాలయాల్లోని టెస్ట్ ట్రాక్‌ల వద్ద డ్రైవింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందనే అంశాన్నీ కూడా పరిశీలిస్తున్నారు.

PUBLIC NOTICE

This is to inform to the general public that my client is intending to purchase the notice schedule property from its rightful owners for valuable consideration. My client further states that the general public are hereby informed that if anybody is having any objection in connection with the sale transaction that may be entered between my client and the rightful owners of the notice schedule land, may send their objections within ten (10) days from the date of this publication to me. My client further states that if no objections are received within ten (10) days my client will proceed with the sale transaction with the rightful owners of the notice schedule property.

Schedule of Property

All that the lands to an extent of Ac.360-75 Gts in Sy. Nos. 73 to 79 and 82/ Part to 101 situated at Bacharam Village, Hayathnagar Mandal, Ranga Reddy District in one compact block having boundaries on East-Neighbor's land; West - Hills; North- Main Road and South-Neighbors land.

Gandham Bhaskar, Advocate
10-5-24, Mahara Block, Garden Towers, Masab Tank, Hyderabad - 500 028
Telangana State, Mob: 98494 37818
bhaskar.counsel@gmail.com

మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ఆవిష్కరించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ప్రారంభం

సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు హెచ్చరించారు. మహిళలను వేధించి పట్టుబడే వారి ప్రవర్తనపై ఆరు నెలల పాటు ప్రత్యేక నిఘా కొనసాగిస్తామంటూ.. ఇందుకు సంబంధించిన 'మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్'ను సీపీ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను వివిధ రకాలుగా వేధించే నిందితులు ఒకసారి అరెస్టయిన తరువాత బాధితులపై కక్ష్య పూరిత వేధింపులు, దాడులు చేయకుండా ఉండేందుకు వారి ప్రవర్తన, వారి రోజువారీ కార్యకలాపాలపై మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ద్వారా నిఘా ఉంటుందన్నారు. ఈ రిజిస్టర్‌లో గతంలో లైంగిక నేరాలకు పాల్పడిన నేరస్తులు మళ్లీ అలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండేలా నిఘా పెడుతామన్నారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

రాచకొండ పరిధిలో షీ టీమ్స్‌కు పట్టుబడ్డ 118 మందికి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. బస్టాండ్‌లు, రైల్వే, మెట్రో స్టేషన్లు, విద్యా కేంద్రాలు, మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో పోకిరీల చేష్టలను కట్టడి చేసేందుకు డెకాయి ఆపరేషన్లు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. వీరితో పాటు ప్రేమ పేరుతో, ఉద్యోగాలిప్పిస్తామంటూ, మద్యం మత్తులో వేధింపులు చేసే వారిపై వచ్చిన ఫిర్యాదులతో ఆయా పోలీస్ స్టేషన్లలో నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. షీ టీమ్స్‌కు సమాచారం అందగానే బాల్య వివాహాలను నిలిపేస్తున్నామని, హయత్‌నగర్‌లో ఇటీవల ఒక బాల్య వివాహాన్ని ఆపేసినట్లు తెలిపారు. ఈ నెల పదిహేను రోజుల్లో సుమారు 9700 మందికి 60 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మహిళా చట్టాలు, వారి హక్కులు, నేరాలపై అవగాహన కల్పిస్తూ మీ కోసం షీ టీమ్స్ ఉన్నాయంటూ భరోసా ఇచ్చామన్నారు.

షీ టీమ్స్‌కు చిక్కిన 39 మంది

హైదరాబాద్ షీ టీమ్స్ ఈవ్‌టీజింగ్ పాల్పడుతున్న 39 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు మహిళా భద్రత డీసీపీ కవిత తెలిపారు. ఎగ్జిబిషన్, నాంపల్లి, చార్మినార్, అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, పరేడ్ గ్రౌండ్, కైట్ ఫెస్టివల్, పీపుల్స్ ప్లాజా తదితర ప్రాంతాల్లో షీ టీమ్స్ ఈవ్‌టీజర్లను పట్టుకుందన్నారు. ఇందులో 10 కేసుల్లో నిందితులకు మూడు రోజులు శిక్షలు, రూ. 250 జరిమానా విధించగా, మరో మూడు కేసుల్లో న్యాయస్థానం వార్నింగ్ ఇచ్చిందన్నారు.

దుస్తుల్లో పెట్టి..

ప్రైవేటు బస్సులో తెచ్చి..

రాజస్థాన్ టు హైదరాబాద్ డ్రగ్స్ స్మగ్లింగ్ నలుగురు అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

కోటి విలువైన హెరాయిన్, ఎండీఎంఏ స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ బస్సులో దుస్తుల చాటున మాదకద్రవ్యాలను రవాణా చేస్తూ, నగరంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి కోటి రూపాయల విలువైన సరుకును స్వాధీనం చేసుకున్నారు. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన నరేంద్ర బిష్ణోయ్, ప్రవీణ్ బిష్ణోయ్ జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి, మీర్‌పేట్‌లోని నందిహిల్స్ ప్రాంతంలో నివాసముంటూ స్టీల్ రేయిలింగ్ పనులు చేస్తున్నారు. ఈ ఇద్దరు డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. రాజస్థాన్ నుంచి డ్రగ్స్‌ను తెచ్చి.. వారు కూడా వాడుకుంటూనే ఇతరులకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో మీర్‌పేట్ ప్రాంతంలో నివాసముండే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు హేమ రామ్, పక్కా రామ్ దేవసి అలియాస్ ప్రకాశ్ కూడా వీరితో జత కట్టాడు. వీళ్లంతా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. రాజస్థాన్‌లో హెరాయిన్ రూ. 5 వేల నుంచి రూ. 6 వేలు, ఎండీఎంఏ రూ. 2 వేల నుంచి రూ. 4 వేలకు గ్రాము చొప్పున కొని వీటిని హైదరాబాద్‌లో రూ. 10 వేల నుంచి రూ. 12 వేల చొప్పున అమ్మాలని ప్లాన్ వేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు వెళ్లి ప్రధాన డ్రగ్స్ విక్రేతలను కలిసి 150.3 గ్రాముల హెరాయిన్, 32.1 గ్రాముల ఎండీఎంఏను కొని దుస్తుల్లో పెట్టి.. ప్రైవేట్ బస్సులో నగరానికి తెచ్చారు. వీటిని సిటీలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండడంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బృందం రాజస్థాన్‌కు చెందిన నలుగురిని పట్టుకుంది. వారి నుంచి 150.3 గ్రాముల హెరాయిన్, 32.1 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు రెండు ద్విచక్రవాహనాలు, ఆరు మొబైల్స్, రూ. 2500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ర్యాన్సమ్ వేర్ అటాక్

సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): ఒక ప్రైవేట్ సంస్థ సర్వర్‌పై సైబర్‌నేరగాళ్లు ర్యాన్సమ్‌వేర్ అటాక్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లోని ప్రొక్వెస్ట్ సొల్యూషన్స్ సంస్థ వివిధ ప్రైవేట్ కంపెనీల మానవవనరులకు సంబంధించిన అంతర్గత విచారణ చేస్తుంది. ఈ కంపెనీ సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాను చోరీ చేసిన సైబర్‌నేరగాళ్లు, 0.2 విలువైన బిట్ కైయిన్(సుమారు రూ. 7 లక్షలు) చెల్లిస్తేనే డేటాను తిరిగి ఇస్తామంటూ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సంస్థ నిర్వాహకులు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

★LSS వాటర్ ప్రూఫింగ్: బాత్ రూమ్స్, రూఫ్స్, వాటర్ ట్యాంక్స్, సెల్లార్ గ్రౌటింగ్, బ్రిక్ వాల్స్, శ్లాబ్స్, ఏదైనా లీకేజీ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 9440374354. NT-319665

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

TOURS & TRAVELS

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకుల; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, నేపాల్ యాత్రలకు సంప్ర॥: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

BUSINESS OFFER

★శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339. NT-319803-All

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★Shamirpet, Medchal Dist., 194 Sq.yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-313985

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★విల్లాస్ G+1తో స్విమ్మింగ్ పూల్ 1.5 Cr. & H.M.D.A. Sq.yd. 13,000/- & D.T.C.P. Sq.yd. 5,500/- & ఫామ్ ల్యాండ్ Sq.yd. 3,799/-, శాంతి. Cont: 9381489468. NT-319185

★ఆస్తిపరులంటే భూమి ఉన్నవారు, భూమి అంటే ధైర్యం, భూమి అంటే భరోసా, భూమి అంటే మనశ్శాంతి. యాదాద్రి, షాద్‌నగర్, సదాశివపేటలో మా వెంచర్లు ఉన్నాయి. గజం ధర: 6,999/- నుండి మొదలు. 8801085626 / 9652264926. NT-45376

COMM.FLAT FOR SALE

★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070. NT-319153

FLAT FOR SALE

★న్యూ ఇయర్ ఆఫర్... E-Bike ఫ్రీ, 1&2 BHK Flats 2 లక్షలతో బుకింగ్ చేసేవారికి మాత్రమే. యాదాద్రి టెంపుల్ దగ్గర, కమర్షియల్, లగ్జరీ సూట్ రూమ్స్, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

★Dulapally, Kompally: N/F, 3BHK (1539 Sft.) Flat Sale. Newly Constructed with Pool, HUDA Layout, Ready to Occupy. 9000433290. NT-319417

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

HOUSE FOR SALE

★Gandhinagar Fully Furnished Triplex House and Single Bedroom Portion (Second Floor) in 223 Sq. yds. (Total 5000 Sft.). 9248011156. NT-319245

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు కావలెను. ఐదు సంవత్సరాల అనుభవం, Ameerpet చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. సంప్రదించవలసిన నెంబర్: 9246365655. NT-319249

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★Male & Female Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary & Accommodation. Qly.: Graduation, Age: 35-45 yrs. Ph: 8106841115, 040-40042250. NT-1433

★Wanted Engineering Graduates / Diploma / ITI Freshers as Trainee Engineers in our Factory, located @ Gandhinagar Industrial Area, IDA-Kukatpalli. Contact Castall Technologies, Email: hr@castalltech.com, Ph: 9959223631. NT-45594

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

సంక్రాంతి బంపర్ ఆఫర్
ఫ్రీ! ఫ్రీ! 10 గ్రా॥ గోల్డ్ ప్రతిప్లాటు బుకింగ్‌పై
గజం : రూ.4999/-
యాదాద్రి పుణ్యక్షేత్రానికి అతి సమీపంలో ఓపెన్ ప్లాట్లు కలవు
ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను
జీతం + కమీషన్ + అలవెన్స్
9014297729

CHANGE OF NAME

★I, NARASIMHA REDDY LINGALA, H.No. 1-8-39/1/502, Ravindra Nagar, Street No. 8, Habsiguda, Hyderabad. Changed My Name NARASHIMA REDDY LINGALA (Old Name) as NARASIMHA REDDY LINGALA (New Name) for all Records purpose. NT-339

★I, VINUSHA BHARATH GUNTUPALLI, W/o. Guntupalli Bharath, Age: 34y, Occ: Pvt. Job, R/o. Flat No. 502, Plot No. 145/P, Sai's Diamond Residency, Quthbullapur, Hyd-500 037, have Changed My Name MOKKAPATI VINUSHA, D/o. Mokkapati Venkateswara Rao to VINUSHA BHARATH GUNTUPALLI, W/o. Guntupalli Bharath for all Record purpose. NT-311055

★I, RAMIREDDY RAVINDRANATH REDDY, S/o. R.Rama Krishna Reddy, R/o. H.No. 6-5-224, Self Finance Colony, Vanasthalipuram, R.R. Dist.-500 070, T.S. In My Aadhaar Card & Pan My Mame mentioned as RAMIREDDY RAVINDRANATH REDDY, but in My Passport mentioned as RAMIREDDY RAVINDRANATHA REDDY. Both the above Names belongs to me and one only. NT-319190

★I, RAMIREDDY PADMALATHA, W/o. R.Ravindranath Reddy, R/o. H.No. 6-5-224, Self Finance Colony, Vanasthalipuram, R.R. Dist.-500 070, T.S. In My Aadhaar Card & Pan My Name mentioned as RAMIREDDY PADMALATHA, but in My Passport mentioned as RAMIREDDY VENKATA NAGA PADMALATHA. Both the above Names belongs to me and one only. NT-319190

★I, MAMTA SARDA, W/o. Mahesh Chandra Sarda, R/o. 14-7-57, Begum Bazaar, Beside Motilal School, Nampally, Hyderabad, TS-500 012, have state that in My Passport My Name is mentioned as MAMTA RANI SARDA and in all other Documents My Name is mentioned as MAMTA SARDA. So, the both Names are one & the same and belongs to me only. NT-311055

LOST

★I, PADMA SRI RAJANI, R/o. H.No. 16-10-228, Flat No. 408, Sri Rama Apt., MCH Colony, Old Malakpet, Hyderabad, Telangana-500 036, India have Lost Passport No. N910532, Dt. 15/03/1993, Issued at Hyderabad. If found, please return. Finder please Contact: 9989636094. NT-45647

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnagaram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

భర్తతో గొడవ పడి..

బంజారాహిల్స్, జనవరి 19: భర్తతో గొడవపడి కుమార్తెతో సహా ఇంట్లోంచి వెళ్లిన గృహిణి తిరిగి రాలేదు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా దావాజిపల్లికి చెందిన ప్రశాంత్‌రెడ్డి, కస్తూరి దంపతులు బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరానగర్‌లో ఉంటున్నారు. తమ ఏండేండ్ల కుమార్తె బిందురెడ్డిని సొంతూరిలోని నానమ్మ వద్ద ఉంచి అక్కడే చదివించాలని ప్రశాంత్‌రెడ్డి భావించాడు. ఇదే విషయాన్ని భార్యతో చర్చించగా, ఆమె కూతురును ఊరికి పంపించేది లేదని తేల్చిచెప్పింది. ఈ విషయంపై దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ కోసం ఈనెల 15న ప్రశాంత్‌రెడ్డి తల్లి ఇందిరానగర్‌కు వచ్చింది. కుమార్తెను తీసుకువెళ్లేందుకే వచ్చిందని కస్తూరి భావించింది. కుమార్తె బిందురెడ్డిని తీసుకుని బయటకు వెళ్లిపోయి తిరిగి రాలేదు. శుక్రవారం ప్రశాంత్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అతివేగంతో.. అదుపు తప్పి..

బంజారాహిల్స్: మితిమీరిన వేగంతో వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టింది. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. విద్యానగర్‌కు చెందిన ధ్రువ అనే యువకుడు తన స్నేహితులతో కలిసి శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో బంజారాహిల్స్ రోడ్ న.ం 1లోని తాజ్ కృష్ణా వైపు నుంచి పంజాగుట్ట వైపునకు కారులో వస్తుండగా, జీవీకే మాల్ వద్ద ప్రమాదం జరిగింది. కారులో ఉన్న ధ్రువతో పాటు సయ్యద్ యూసుఫుద్దీన్, జొహాబ్ షేక్, మహ్మద్ జయాన్, రిషిత అనే విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన ధ్రువపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బహుమతి వచ్చిందంటూ..

వెంగళరావునగర్, జనవరి 19 : బహుమతి వచ్చిందంటూ బురిడీ కొట్టించి ఓ ప్రభుత్వ ఉద్యోగిని నుంచి రూ. 35 వేలను సైబర్ మోసగాళ్లు కాజేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. సచివాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేసే ఉద్యోగినికి ఈనెల 17న ఎన్‌వోయూ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. బహుమతి గెల్చుకున్నారని ఆమెను నమ్మించారు. ఆ బహుమతి తీసుకోవాలంటే అమెజాన్‌లో రూ.5 వేలు విలువ చేసే వస్తువును కొనుగోలు చేయాలన్నారు. ల్యాప్‌టాప్ లేదా ఐ ఫోన్, ఎల్‌జీ ఫ్రిజ్ పంపుతామని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి తొలుత రూ.6,499లను వెచ్చించి ఓ వస్తువు కొన్నారామె. జీఎస్‌టీ క్లియరెన్స్ పేరిట రూ.14,490 చెల్లించాలని..రీఫండ్ వస్తుందని మోసగాళ్లు చెప్పారు. మళ్లీ రూ.14,490లను జీ పే ద్వారా చెల్లించారామె. మొత్తం రూ.35,479లను చెల్లించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఎంతకీ బహుమతి రాకపోవడంతో అనుమానించారు. ఇంకా డబ్బులు పంపాలని సైబర్ క్రిమినల్స్ ఫోన్లు చేస్తుండటంతో బాధితురాలు తాను మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోజుకు 3వేలు అనగానే..

బంజారాహిల్స్, జనవరి 19: 'రోజుకు రూ.3వేలు సంపాదించాలని ఉందా'... అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనను నమ్మిన ఓ యువకుడిని దోచుకున్నారు సైబర్‌నేరగాళ్లు. బంజారాహిల్స్ రోడ్ నం. 12లో ఉంటున్న దినేశ్‌కు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఉద్యోగ ప్రకటన కనిపించింది. ఆన్‌లైన్‌లో పనిచేస్తూ రోజుకు రూ. 3వేలు సంపాదించవచ్చంటూ ఉండటంతో లింక్ ఓపెన్ చేశాడు. అతడికి కొన్ని టాస్కులు ఇచ్చి.. కొంత డబ్బులు పంపారు. ఆ తర్వాత మరింత పెట్టుబడి పెడితే ఎక్కువ లాభం వస్తుందంటూ నమ్మించి...సుమారు రూ.26 వేలు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార దందాలో

కాంగ్రెస్ నేత అనుచరుడు

సిటీబ్యూరో/అబిడ్స్: వివిధ రాష్ట్రాల నుంచి యువతులను తీసుకొచ్చి తన హోటల్‌లో వ్యభిచార దందా నిర్వహిస్తున్న ఒక కాంగ్రెస్ లీడర్ ముఖ్య అనుచరుడితో